

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 15 జనవరి 2024 పేజీలు : 04






## రేపే ప్రధాని నరేంద్రమోడి జిల్లా పర్యటన

**- నాసిన్ కేంద్రం, లేపాక్షి ఆలయం సందర్శించనున్న ప్రధాని - పాల్గొనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్‌లు**

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా పర్యటనకు ఈ నెల 16వ తేది మంగళవారం భారతప్రధాని నరేంద్రమోడి రానున్నారు. ప్రధాన మంత్రి పర్యటనను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిలు పాల్గొననున్నారు. నాసిన్‌లోని యాంటీ క్యూస్ స్మగ్లింగ్ స్టడీ సెంటర్‌ను, నార్కొటిక్ స్టడీ సెంటర్‌ను ప్రధాన మంత్రి సందర్శించనున్నారు. అనంతరం వైల్డ్ లైఫ్ క్రైమ్ డిటెక్షన్ కేంద్రాన్ని, అలాగే గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఎక్స్‌రే బ్యాగేజ్ స్క్రీనింగ్ కేంద్రాలను ప్రధాని సందర్శించనున్నట్లు సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ తెలియజేశారు. అనంతరం ప్రధాని చేతుల మీదుగా రుద్రాక్ష మొక్కలను నాటడం జరుగుతుందని, అక్కడే ఉన్న భవన నిర్మాణ కార్మికులతో ప్రధాని కొద్దిసేపు ముచ్చటించిన అనంతరం వారితో గ్రూప్‌ఫోటో సెషన్ దిగుతారని, అనంరతం 74, 75 బ్యాచ్ల ఆఫీసర్ ట్రైనీలతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రధాని పాల్గొనున్నారు. ఇందులో బాగంగా 'ఫ్లోర్ ఆఫ్ పాలసముద్రం' అనే పుస్తకాన్ని ప్రధాని ఆవిష్కరిస్తారని, నాసిన్ కేంద్రానికి ధృవీకరణ పత్రాన్ని అందించి సభలో ప్రసంగించనున్నట్లు సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ తెలియజేశారు. అదే రోజు ప్రదాని లేపాక్షిలోని వీరభద్రస్వామి ఆలయాన్ని ఎఎస్ఎల్ ప్రతినిధి బృందాలతో కలిసి పర్యటించనున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. ఈ సందర్భంగా ఆదివారం లేపాక్షిలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు జిల్లాఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలు వివిధ శాఖల అధికారులతో హెలీప్యాడ్ స్థలాన్ని, టూరిజం అతిథి గృహంను సందర్శించి ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలకు ముందస్తు ఏర్పాట్లు చేశారు. ఆలయం విశిష్టత తెలిజెప్పే గైడ్లు అందుబాటులో ఉండాలని, ఆంబులెన్స్, ఫైర్ వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని వారు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఎటువంటి పొపాట్లకు తావు లేకుండా ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గోరంట్లలోని పాలసము ద్రం సమీపంలోని నాసిన్ కేంద్రంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రధాన మంత్రి షెడు య్యల్ ప్రకారం కార్యక్రమాల వివరాలు ముందస్తుగా గుర్తించి అవసరమైన మేరకు పనులు పూర్తిచేయాలని ఆయా శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. వీరి వెంట రీజనల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.కె.పార్థు, ఇంటెలిజెన్స్ స్టేట్ ఎస్‌పి లతా మాధురి, టూరిజం అధికారి నాగేశ్వర్ రెడ్డి, ఎస్‌పి పిఆర్ గోపాల్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, ఫైర్ సేఫ్టీ అధికారి నాగేశ్వర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎ తిపేంద్రనాయక్, ఇతర శాఖల అధికారులు, డిఐసి జనరల్ మేనేజర్ చాంద్‌బాషా, డిఐపిఆర్ఓ ఎడి వేలాయుధం, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ సోనీ, సాంఘిక సంక్షేమ శాఖ సాధికారత అధికారి శివరంగ ప్రసాద్, పుట్టపర్తి, కదిరి, ధర్మవరం ఆర్‌డిఓలు భాగ్యరేఖ, వంశీ, రమేష్ రెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి కరుణసాగర్, డిపిఓ విజయ్‌కుమార్, ఫుడ్‌సేఫ్టీ అధికారి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



## రైస్ పుల్లింగ్ పేరుతో బురిడీ

- ❖ కోట్ల రూపాయలకు పడగలెత్తిన ఓ సాధారణ వ్యక్తి
- ❖ ఐదు రాష్ట్రాల్లో కుప్పలుతెప్పలుగా బాధితులు
- ❖ ధనవంతులే అతని టార్గెట్
- ❖ 50 మందితో ప్రయివేటు సైన్యం హల్‌చల్
- ❖ ప్రజాప్రతినిధుల పేరుతో అధికారులకు బెదిరింపులు
- ❖ అభివృద్ధి పేరుతో ప్రజాధనం స్వాహా



**అనంతపురం, జనవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి**

**"బియ్యపు గింజలను ఆకర్షించే పాత్ర ఎంతో అరుదైనది, మహిమలు కలది. ఇది ఇంట్లో ఉంటే అపారమైన సంపద వస్తుంది. రాజకీయ నాయకులు అయితే అనేక ఉన్నత పదవులు పొందుతారు. వ్యాపారస్తులు అయితే కోట్ల రూపాయలు సంపాదిస్తారు" అంటూ కదిరి నియోజకవర్గంలోని ఓ మండలానికి చెందిన వ్యక్తి సుమారు ఐదు రాష్ట్రాల్లో ధనవంతులను, రాజకీయ నాయకులను బురిడీ కొట్టించి కోట్ల రూపాయలు సంపాదించినట్టు తెలుస్తోంది. బ్లఫ్ మాస్టర్ సినిమాలో లాగా కొన్ని సంఘటనలు అచ్చం అలాగే కదిరి నియోజకవర్గంలోని ఓ వ్యక్తి నిర్వహిస్తూ తన దందా కొనసాగిస్తున్నారు. తనకు గుప్తనిధుల తవ్వకాల్లో మహిమ కలిగిన రాగి చెంబు దొరికిందని నమ్మబలుకుతూ రైస్ పుల్లింగ్ పేరుతో కొందరిని బురిడి కొట్టించి కోట్ల రూపాయలు దండుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. తనకు పురాతన మహిమ కలిగిన రాగి చెంబు దొరికిందని, ఇది ఎంతో అద్భుతమైనది, మహిమ కలదని ఐదు రాష్ట్రాల్లోని చాలా మందికి నమ్మబలికి మోసం చేసినట్టు సమాచారం. అతని మోసానికి బలైన చాలా మంది బయటకు చెప్పకోలేకపోవడంతో ఆయన మోసానికి అడ్డుఅదుపూ లేకుండా పోతోంది. ధనవంతులను, రాజకీయ నాయకులను టార్గెట్ చేసి కోట్ల రూపాయలకు పడగలెత్తాడు. ప్రజాప్రతినిధుల పేర్లను అడ్డు పెట్టుకుంటూ అటు అధికారులను, ఇటు పోలీసులను భయపెట్టి తన భూదందాలను, కబ్జాలను, దౌర్జన్యాలను, అక్రమాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.**

కదిరి నియోజకవర్గంలోని ఓ మండలానికి చెందిన సాధారణ వ్యక్తి అతను. కొన్ని సంవత్సరాల క్రితం కాళ్లకు చెప్పులు కూడా ఉండేవి కావు. అతను వ్యవసాయం చేసుకుంటూ ఆవులను మేపుకుంటూ పాల వ్యాపారం చేసుకుంటున్న అతను సులభంగా డబ్బు సంపాదించేందుకు రైస్ పుల్లింగ్ అవతారం ఎత్తాడు. తనకు ఒక మహిమ కలిగిన రాగి చెంబు గుప్తనిధుల తవ్వకాల్లో దొరికిందని, దీన్ని పిడుగులు పడిన సమయంలో అక్కడ దొరికిన కొన్ని అద్భుతమైన ముక్కలతో తయారు చేసిందని, ఇది చాలా శక్తివంతమైనదని అందరినీ నమ్మబలికాడు. ఈ చెంబుకు దేనినైనా లాక్కునే శక్తి ఉందని, ఇది ఇంట్లో ఉంటే వ్యాపారస్తులకు కోట్ల రూపాయలు సంపద వస్తుందని, రాజకీయ నాయకులకు అనేక ఉన్నత పదవులు వరిస్తాయని నమ్మబలికాడు. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో ఎంతో మంది అతని చేతుల్లో బలయ్యారు. కోట్ల రూపాయలు నష్టపోయారు. చాలా వరకు బ్లాక్ మనీ కావడంతో బాధితులు ఫిర్యాదు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు.

**ఖరీదైన వాహనాల్లో హల్‌చల్...**

రైస్ పుల్లింగ్ పేరుతో మోసం చేస్తూ వచ్చిన ఆయన తన చుట్టూ 50 మంది వ్యక్తులతో ప్రయివేటు సైన్యం ఏర్పాటు చేసుకున్నాడు. పంచ లోహాలతో తయారు చేసిన కొన్ని కలశాలు అడ్డు పెట్టుకున్నాడు. వాటిని చూపుతూ ఎంతో మందికి బురిడీ కొట్టించి కోట్ల రూపాయలను దండుకున్నాడు. సుమారు ఖరీదైన 6 వాహనాలపైనే ఉన్నాయి. వాటి విలువ 1.50 కోట్ల రూపాయలపైనే ఉంటుందంటే అతిశయోక్తి కాదు. మార్కెట్‌లో ఏ కొత్త కారు వచ్చిన ముందు అతను కొనుగోలు చేయాల్సిందే. 50 మందితో ఏర్పాటు చేసుకున్న ప్రయివేటు సైన్యంతో అటు అధికారులను బెదిరిస్తూ అనేక అక్రమ పద్ధతిలో పనులు చక్కబెట్టుకుంటున్నట్టు తెలుస్తోంది.

**కర్నాటక రాష్ట్రంలో ఓ అధికారికి టోకరా...**

కర్నాటక రాష్ట్రంలోని దేవాదాయ శాఖకు చెందిన ఓ అధికారికి రైస్ పుల్లింగ్, మహిమ కలిగిన చెంబు గురించి వివరించి సుమారు ఒక కోటి రూపాయల డబ్బులు కాజేసినట్టు సమాచారం. ఆ అధికారి చెక్కు రూపంలో కోటి రూపాయలు ఇచ్చారు. దానిపై విత్‌డ్రా తేదీని ముందు నెలకు వేశారు. అతని వ్యవహారంపై అనుమానం రావడంతో ఆ అధికారి చెక్‌ను డ్రా చేయనివ్వకుండా అడ్డుపడ్డాడు. ఈ వ్యవహారం ప్రస్తుతం కోర్టులో నడుస్తోంది. అలాగే రాజమండ్రికి చెందిన ఓ మహిళా ప్రజాప్రతినిధికి కూడా ఇలాగే మోసం చేసినట్టు తెలుస్తోంది. రాగిచెంబు ఎంతో మహిమ కలదని, ఎమ్మెల్యే సీటు రావడంతో పాటు ఉన్నత పదవి కూడా వరిస్తుందని నమ్మబలికి సుమారు 4 కోట్ల రూపాయలు కొల్లగొట్టినట్టు తెలిసింది. అతను చేసిన మోసాన్ని పసిగట్టిన ఆ మహిళా ప్రజాప్రతినిధి గట్టిగా నిలదీయడంతో రాజీ అయినట్టు తెలుస్తోంది. ఓ రాష్ట్రానికి చెందిన వారు అతను చేసిన మోసాన్ని గ్రహించి ఇంటిపై దాడి చేసి గాయపరిచారు. గాయపడిన ఆయన తాను రోడ్డు ప్రమాదంలో గాయపడ్డానని నమ్మబలికినట్టు సమాచారం. ఈ వ్యవహారం బయటకు రాకుండా జాగ్రత్తపడ్డారు.

మిగతా 4లో...

## కొనసాగిన మంత్రి ఉషాశ్రీ చరణ్ పర్యటన



గ్రామప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

**రొద్దం, జనవరి 14 ప్రభాతవార్త**

మంత్రి పర్యటనలో భాగంగా నాల్గవ రోజు ఆదివారం శేషాపురం, బూదిపల్లి, రొప్పాల, పి.కొత్తపల్లి, పెద్దమంతూరు, చెరుకూరు, ఉప్పరపల్లి, లక్కసానిపల్లి, తిమ్మాపురం, చినమంతూరు గ్రామాల గుండా పర్యటించి దందేవల్లి గ్రామంతో పర్యటించారు. ఈసందర్భంగా మహిళలు, వైకాపా కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కె.మరవపల్లి గ్రామంలో కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి, ముత్యాలమ్మ ఆలయంలో మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావానలి పూజలు నిర్వహించి, అంబేద్కర్ విగ్రహ్యానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని, అన్ని సంక్షేమ పథకాలను పారదర్శకంగా పేదల వారి గడప వద్దకే డోర్ డెలివరీ చేస్తున్నాడన్నారు. ఈ సంక్షేమ పాలన కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్న కార్యకర్తలకు, నాయకులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, మార్కెట్‌యార్డు చైర్మన్ కలిపి శ్రీనివాసులు, పెనుకొండ నియోజకవర్గ నాయకులు పోతిరెడ్డి, పుష్పం సుధాకర్‌రెడ్డి, క్రరా సంజీవరెడ్డి, వైశాలి జయశంకర్‌రెడ్డి, రొద్దం జడ్పిటిసి పద్మావతి, యంపిపి చంద్రశేఖర్, మండల కన్వీనర్ తిమ్మయ్య, ఇతర నేతలు నగరూరు నారాయణరెడ్డి, అక్కులప్ప యాదవ్, చిటిమి నారాయణరెడ్డి, బి.నారాయణరెడ్డి, కుర్లపల్లి లక్ష్మినారాయణరెడ్డి, ధనుంజయరెడ్డి గార్లతోపాటు మండలంలోని అన్ని పంచాయితీల సర్పంచులు, వార్డు మెంబర్లు, వాలెంటీర్లు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయండి

**- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురం సిటీ, జనవరి 14 ప్రభాతవార్త**

జగనన్న కాలనీలో నిర్మితం అవుతున్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశించారు. అనంత పురం అర్బన్ నియోకవర్గ పరిధిలోని లబ్దిదారులకు సంబంధించి ఉప్పరపల్లి, కొత్తపల్లి, కురుగుంట్ల లే ఔట్లలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణపు పనులను ఆదివారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో పర్యటించి ఇళ్ల నిర్మాణాల పురోగతిని స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులతోపాటు ఆయా కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను చేపడుతున్న సంస్థల ప్రతినిధులతో ఆయా కాలనీల్లో ఎన్ని మంజూరు అయ్యాయి, ఎన్ని ఇళ్లు చివరి దశలో ఉన్నాయి, ఎన్ని ఇళ్లు పునాది స్థాయిలో ఉన్నాయి అని ఆరాతీశారు. పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి వీలైనంత వరకు ఫిబ్రవరిలోపు లబ్దిదారులకు ఆయా ఇళ్లను కేటాయించే దిశగా వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. జగనన్న కాలనీల్లో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మౌలిక వసతులు కల్పనకు ప్రాధాన్యత ఇస్తుండటంతో లబ్దిదారులు కూడా కాలనీల్లోని ఇళ్లల్లో చేరేందుకు సంసిద్ధంగా ఉన్నారని, ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్దిదారులకు అందించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట ఇన్‌చార్జ్ హౌసింగ్ పిడి నరసింహారెడ్డితోపాటు నిర్మాణ సంస్థల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



ఇళ్ల నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

## మెట్టును కలిసిన జడ్పిటిసి వర్గం

డి.హీరేహాళ్, జనవరి 14 ప్రభాతవార్త:

డి.హీరేహాళ్‌కు చెందిన వైకాపా రెండవ వర్గం రాయదుర్గం తరలివెళ్లి ఏపిఐఐసి చైర్మెన్, వైకాపా సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డిని కలుసుకొని అభినందనలు తెలిపారు. వైకాపా ప్రభుత్వం రాయదుర్గం నియోజకవర్గం పార్టీ సమన్వయకర్తగా, ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుత ఏపిఐఐసి చైర్మెన్ మెట్టును ప్రకటించడంతో ఇందుకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఆదివారం డి.హీరేహాళ్ జడ్పిటిసి హసీనాబాను మామ మండల మైనార్టీ నాయకుడు రహంతుల్లా, సోమలాపురం సర్పంచ్ యు.సుదర్శన్‌రెడ్డి వర్గం వైకాపా నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లి రాయదుర్గం పట్టణంలోని ఏపిఐఐసి చైర్మెన్ స్వగృహంలో కలుసుకొని శాలువా కప్పి పూలమాలలు వేసి పూల మొక్కలు అందించి సన్మానించారు. ముందుగా మండల కేంద్రంలోని వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి రాయదుర్గంకు బయలుదేరి వెళ్లారు. మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తల మధ్య అధిపత్య పోరు ఉన్నట్లు తేటతెల్లమైంది. దీంతో రెండు వర్గాలుగా విడిపోయి విడివిడిగా వెళ్లి సమన్వయకర్తను కలుసుకొని తమ మద్దతును తెలియజేశారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని మడెనహళ్లి, పులకుర్తి, హోసగుడ్డం, నాగలాపురం, మల్లికేతి, సోమలాపురం తదితర గ్రామాల నుండి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో జన సమీకరణతో రాయదుర్గం ఏపిఐఐసి చైర్మెన్, వైకాపా సమన్వయకర్త మెట్టు వద్దకు క్యూ కట్టారు.

మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి దుకాణం ఖాళీ చేసి మెట్టు వద్దకు క్యూ కట్టారు. మెట్టును కలిసిన వైకాపా నాయకుల్లో సింగాడి జగదీష్, నల్లబండ్ల వద్రప్ప, నాగయ్య, సింగాడి మంజునాథ, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఖాసింపీరా, సర్మాస్‌వలీ, భాస్కర్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మెట్టు గోవిందరెడ్డిని కలుసుకొని పూలమొక్కలు అందజేస్తున్న హీరేహాళ్ వైకాపా నాయకులు.

## 16న ప్రధాని మోడీ లేపాక్షి ఆలయం సందర్శన

**- ప్రధాని భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్ఎల్ పి.కె.యాదవ్**



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పిలు

**లేపాక్షి, జనవరి 14 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా, వీరభద్రస్వామి దేవాలయాన్ని ఈ నెల 16వతేదీన భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి సందర్శించనున్నట్లు కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. అదే విధంగా మోడీ పర్యటనలో కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్, రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలు కూడా పర్యటలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్‌పి మాధవ రెడ్డి హెలిప్యాడ్ నిర్మాణం కోసం జవహర్ నవోదయ విద్యాలయం, మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాల, చిలమత్తూరు జాతీయ రహదారి పక్కనే వున్న పల్లపు భూములను పరిశీలించారు. చివరికి లేపాక్షి,

మిగతా 4లో...

## రామకృష్ణ పేరు ఎత్తే అర్హత ప్రకాష్‌రెడ్డికి లేదు

**- సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్**

**అనంతపురం, జనవరి 14 ప్రభాతవార్త బ్యూరో**

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మ ఆజీ ఎమ్మెల్యే రామకృష్ణను విమర్శించే అర్హత రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జునతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. రూరల్ పరిధిలోని జగనన్న కాలనీలో 9 మంది బెంగాల్ వర్కర్లను కిడ్నాప్ చేసి చట్టాన్ని ఉల్లంఘించాడని సాక్షాత్తు ఆ రాష్ట్రానికి చెందిన ఎంపి హౌల్ చౌదరి అనంతపురం జిల్లా కలెక్టర్, ఎస్పికి లేఖ రాశారని దీంతో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి దౌర్జన్యాలు మరో సారి బహిర్గతమయ్యాయని

మిగతా 4లో...



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

## కీడు తొలగాలి.. ఏపి వెలగాలి...

**సైకో పోవాలి... సైకిల్ రావాలి...**



చీకటి జివోలను బోగిమండల్లో దహనం చేస్తున్న మాజీ మంత్రి కాలవ,నాయకులు

**రాయదుర్గం, జనవరి 14 ప్రభాతవార్త:**

తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ఆదేశాలతో ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడిపై పెట్టిన అక్రమ కేసులు, చీకటి జివోలు బోగిమంటల్లో దహనం చేసినట్లు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం గుమ్మఘట్ట మండలం పూలకుంట బస్టాండ్‌లో కీడు తొలగాలి, ఏపి వెలగాలి అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే సంక్రాంతి నాటికి చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంక్రాంతి నుంచే రాష్ట్రంలో ఒక మంచి పరిపాలనకు నాంధి ఫలుకుదామన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాల జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అరాచకం, విధ్వంసం తప్పా అభివృద్ధి జరగలేదన్నారు. ఎక్కడచూసినా ప్రతిపక్ష నాయకునిపై అక్రమకేసులు, దౌర్జన్యాలు జరిగాయన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసినందుకు నాపైనే 18కేసులు పెట్టినట్లు ఆయన అన్నారు. ఈ ప్రభుత్వానికి ఆఖరిరోజులు వచ్చాయన్నారు. తెలుగు ప్రజలందరికి మంచి రోజులు రానున్నాయన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ కలిసి సుదీర్ఘంగా సమాలోచనలు జరిపినట్లు ఏవిధంగా ఈరాష్ట్రాన్ని ఒక దుర్మార్గుడి నుండి కాపాడుకోవవాలని, రాష్ట్రాన్ని ఏవిధంగా అభివృద్ధి చేయాలని మాట్లాడుకున్నట్లు పేర్కొన్నారు. జివో నెంబర్ 1 తీసుకువచ్చి ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎక్కడిక్కడ నిర్బందించి ఉక్కుపాదం మోపినట్లు తెలిపారు. రూ.10లక్షల కోట్లు అప్పులుచేసి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచెత్తినట్లు తెలిపారు. ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చకుండా వేలకోట్లు అప్పులుచేసి నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆయన ఆరోపించారు. కావున ఈ అరాచక పాలనకు చమరగీతం పాడాలని, మరల ఒక ప్రజా పరిపాలనను తీసుకురావడానికి మనమందరం కంకణబద్దులై కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

యాడికి, జనవరి 14 ప్రభాతవార్త


ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు

సంక్రాంతి పర్వ దినాన్ని పురస్కరించుకుని మండలంలోని రాయలచెరువు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం గ్రామపెద్దలు, సర్పంచు తలారి అరుణ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందచేసినట్లు గ్రామ పెద్దలు తలారి నాగేష్, రషీద్, మాదాల రామకృష్ణ పరమహంస తెలిపారు. ఈ పోటీల్లో దాదాపు 70 మంది పాల్గొని ముగ్గులు వేశారు. ప్రైవేటు ఉపాధ్యాయులు సుదర్శన్, పలువురు మహిళలు శివలక్ష్మి, కుమారిలు న్యాయనిర్ణేతులుగా వ్యవహరించారు. ఇందులో ప్రథమ బహుమతి సాధించిన విమలకు మిక్సీ, ద్వితీయ బహుమతి సాధించిన కళ్యాణికి కుక్కర్, తృతీయ బహుమతి సాధించిన నవనీతకు ఫ్యాన్‌ను మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, తలారి శివయ్య, భోగాతి నారాయణరెడ్డి, బ్రహ్మానందరెడ్డిలు అందచేశారు. పోటీల్లో పాల్గొన్న అందరికి ప్రోత్సాహక బహుమతులను చీరలను అందచేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ మండల ఉపాధ్యక్షులు ఉపేంద్రగౌడ్, మహేంద్ర, గోవాకు లక్ష్మినారాయణ, రంగా, రామాంజి, పాల్గొన్నారు.


బహుమతి అందచేస్తున్న గ్రామపెద్దలు

## శ్రీరంగనాథునికి తులసిదళార్చన

తాడిపత్రిరూరల్, జనవరి 14 ప్రభాతవార్త



మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ఆది వారం తులసిదళార్చన గావించారు. ధనుర్మాసం 29వ రోజు పురస్కరించుకుని ఉదయం స్వామి వారికి సుప్రభాతసేవ, అభిషేకం, సహస్ర తులసి దళార్చన తదితర పూజలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడి సాయి బాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి జల పాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని దర్శించు కున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.

## నిఖా వేడుకలో పాల్గొన్న రమేష్‌రెడ్డి


నూతన వరునితో రమేష్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జనవరి 14 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని అబుల్ కలాం ఆజాద్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన నిఖా వేడుకకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలదారులకు కొనసాగుతున్న భిక్ష


మాలదారనులకు భిక్ష వడ్డిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జనవరి 14 ప్రభాతవార్త

పట్టణంలోని శివాలయంరోడ్డులో వెలసిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్పస్వామి, శివమాలదారులకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న భిక్ష కార్యక్రమం ఆదివారం 43వ రోజుకు చేరుకుంది. కార్తీకమాసం పురస్కరించుకుని శివమాల, అయ్యప్పస్వామి మాల ధరించిన మాలదారులకు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఏటా భిక్ష కార్యక్రమం కొనసాగుతోంది. ఈ భిక్ష కార్యక్రమంలో పెద్దఎత్తున మాలదారులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి వేడుకలు


ముగ్గు వేసిన దృశ్యం

యల్లనూరు, జనవరి 14 ప్రభాతవార్త

యల్లనూరు మండల ప్రజలు ఆదివారం భోగి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో భోగి మంటల కాంతులు విరజిల్లాయి. తమ కష్టాలను తొలగించాలని ప్రజలు అగ్ని దేవుడిని ప్రార్థించారు. తెల్లవారుజాము నుండే భోగి మంటలతో ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేస్తూ చిన్నా పెద్దా తేడా లేకుండా సందడి చేశారు. చిన్నారులు వేసిన ముగ్గులు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

## కన్నులపండువగా శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి కళ్యాణోత్సవం

యల్లనూరు, జనవరి 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి ఆలయంలో ధనుర్మాసం పూజలు పూర్తయిన సందర్భంగా ఆదివారం స్వామివారి కళ్యాణోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు విజయస్వామి, ప్రసాద్‌స్వామిల ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటరమణస్వామి ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం గర్భగుడి చుట్టూ స్వామివారి ఉత్సవ విగ్రహాలతో పల్లకిసేవ నిర్వహించారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



## భూ హక్కు చట్టాన్ని రద్దు కోరుతూ జిఒ కాపీలు దహనం


జిఒ కాపీలను దహనం చేస్తున్న దృశ్యం

పుట్లూరు, జనవరి 14 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన దుర్మార్గమైన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం జిఒ కాపీలను భోగి మంటల్లో దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు నిర్ణయం మేరకు కేంద్ర ప్రభుత్వం నియమించిన నీతి అయోగ్ ఆదేశాలకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కుల చట్టం తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టం రద్దు చేయాలని కోరుతూ న్యాయ నిపుణులు, వివిధ రైతు సంఘాలు ఆందోళనలు చేయడంతో హైకోర్టు తాత్కాలిక స్టే విధించిందన్నారు. అయితే రైతులకు కీడు కలిగించే అత్యంత దుర్మార్గమైన చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రద్దు చేయాలని భోగి మంటల్లో జిఒ కాపీ ప్రతులను వేసి దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విటి రామాంజినేయులు, ఏపి రైతుసంఘం మండల గౌరవాధ్యక్షులు టి.బాలగుర్రయ్య, మండల కార్యదర్శి సత్తార్ గోపాల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.చిన్నకుళ్లాయప్ప, మండల ఉపాధ్యక్షులు గోపాల్‌కృష్ణ, చిన్నకృష్ణుడు, మండల నాయకులు వి.వెంకటశేఖర్, టి.వీరయ్య, ప్రతాప్, సురేష్, రైతులు గోపాల్, రాజా, నాగసుబ్బరాయుడు, రాము పాల్గొన్నారు.

**సిపిఐ ఆధ్వర్యంలో :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 512 జిఒను రద్దు చేయాలని కోరుతూ ఆదివారం సిపిఐ ఆధ్వర్యంలో మండలంలోని చింతకుంట గ్రామంలో జిఒ ప్రతులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు వెంకటశివారెడ్డి, డిహెచ్‌ఎస్ మండల అధ్యక్షులు పెద్దన్న, నారాయణ, వీరాంజనేయ, కిట్టప్ప, నాగేష్, బాలప్ప, అంజి, నాగేంద్ర, అన్నయ్య, ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం



తాడిపత్రిరూరల్, జనవరి 14 ప్రభాతవార్త

మండలంలోని ఓబులేసుకోనలో వెలసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి కళ్యాణోత్సవం కన్నులపండువగా జరిగింది. ధనుర్మాసం పురస్కరించుకుని ఉదయం అర్చకులు యోగానందశర్మ స్వామివారికి అభి షేకాలు, అర్చనలు, స్వామివారికి ప్రత్యేక అలం కరణ, తదితర పూజా కార్య క్రమాలను నిర్వహిం చారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా కళ్యాణాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఇంటిల్లిపాది భోగి మంటలు

నల్లచెరువు, జనవరి 14, ప్రభాతవార్త:


భోగి మంటలలో పాల్గొన్న యువతీ, యువకులు

భోగి పండుగ సందర్భంగా మండలంలోని యువతీ, యువకులు వేకువనే ఇంటిల్లిపాది ముంగిట ప్రతి ఒక్కరూ భోగి మంటలు పండుగను సంతోషంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా సంప్రదాయ బద్ధంగా గ్రామ ప్రజలు భోగి మంటలు వేస్తే సుఖ సంతోషాలతో భోగ భాగ్యాలతో, సిరి సంపదలు చేకూరుతాయని, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకుంటూ పాడి పశువులు, పంట పొలాలు సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

## అభివృద్ధిని పరుగులు పెట్టించడంలో చంద్రన్నకు సరిరారు

- బాబు ష్యూరిటీలో టిడిపి నాయకులు

ఓబుళదేవరచెరువు, జనవరి 14, ప్రభాతవార్త


కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

సుదీర్ఘ అనుభవం, పరిపాలనా దక్షత, విజనరీ ఉన్న నాయకుడు నారా చంద్రాబాబు నాయుడు అని అభివృద్ధిని పరుగులు పెట్టించడంతో ఆయనకు ఎవరూ సరి రారు అని తెలుగుదేశం పార్టీ టిడిపి ప్రజలకు వివరించారు. పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఓడిసి మండలంలోని కొండకమర్లలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. టిడిపి ప్రభుత్వ పాలనలో సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, రైతు రథాలు, స్పింకర్లు, డ్రిప్పు పరికరాలు ఎలా ప్రజలకు అందించారో వివరించారు. ప్రసుత్త వైకాపా పాలనలో అభివృద్ధి పడకేసిందన్నారు. రాష్ట్రం మరో 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందన్నారు. యువతకు ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సంవత్సరం జ్యాబ్ క్యాలెండర్ విడుదల చేసి యువతకు లక్ష ఉద్యోగాలు ఇస్తానని విస్మరించాడన్నారు. ఎక్కడ చూసినా చంద్రబాబు చేసిన అభివృద్ధి మాత్రమే కన్పిస్తోందన్నారు. రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెట్టాలంటే పరిపాలనా దక్షత, సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండాలన్నారు. ఇదే సందర్భంలో మిని మేనిఫెస్టోలో చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిచ్చి వారి సాధికారతకు పెద్దపీట వేశారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుకాబాయి, పార్లమెంటరీ తెలుగు రైతు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పోగాకు జాకీర్ అహ్మద్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజినేయులు, బోయ సాధికార జిల్లా కమిటీ సభ్యులు కొండే ఈశ్వరయ్య, పార్లమెంటరీ తెలుగు యువత కార్యదర్శి యనమల గంగాధర్, నియోజకవర్గ ఐ టిడిపి ఉపాధ్యక్షుడు పోగాకు షానవాజ్, నాయకులు బీలే నాయక్, లక్ష్మీరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో అఖండ జ్యోతి పూజలు

ఓబుళదేవరచెరువు, జనవరి 14, ప్రభాతవార్త

మండల పరిధిలోని యం కొత్తపల్లి బండపై వెలసిన అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో అఖండ జ్యోతి పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామికి, ఉపాలయాల్లో వివిధ దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 18 కేజీల కర్పూరంతో అఖండ జ్యోతిని వెలిగించారు. అఖండ జ్యోతిని దర్శించుకునేందు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసిపి నుండి టీడీపిలోకి చేరికలు



కందికుంట ఆధ్వర్యంలో టిడిపి పార్టీలోకి చేరిన బాలేపల్లి తండా యువకులు

నల్లచెరువు, జనవరి 14, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బాలేపల్లి తండా వైసిపికి చెందిన సుమారు 30 మంది యువకులు ఆదివారం కదిరి టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో టీడిపిలోకి చేరడం జరిగింది. వైసిపి నుండి టిడిపిలోకి చేరిన వారిని కందింకుట వెంకటప్రసాద్ పార్టీ కండువ కప్పి సాధరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ కష్టాల్లో కన్నీటిదారనవుతా.... సుఖాల్లో ఆనందబాష్పామౌవుతా

- మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, జనవరి 14, ప్రభాతవార్త


ఆర్థిక సాయం అందచేస్తున్న పల్లె

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా వారి కష్టాల్లో కన్నీదారనవుతా... సుఖాల్లో ఆనందబాష్పాలుగా మారుతూ నిత్యం వారి వెన్నంటే ఉంటానంటూ బాధిత కుటుంబాలను మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో వివిధ కారణాలతో బాధపడుతున్న వారిని పల్లె రఘునాథరెడ్డి పరామర్శించారు. ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందిన నారాయణప్ప కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానన్నారు. నారాయణప్ప భార్యకు రూ 5 వేలు ఆర్థిక సాయం అందచేశారు. అదే విధంగా మహమ్మద్ ఖాన్‌కు రూ 5వేలు, ఆనారోగ్యంతో బాధపడుతున్న చాకలి వెంకటరమణ పరామర్శించి రూ 5 వేలు అందచేశారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ.... పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలతో తనకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు ఆపన్న హస్తం అందించేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానన్నారు. పల్లె వెంట మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, కన్వీనర్ జయచంద్ర, జిల్లా మైనార్టీ కార్యదర్శి మండోజి ఆరీఫ్ ఖాన్, తుమ్మల మహబూబ్‌బాష, షబ్బీర్, పీట్ల సుధాకర్, అబ్లు, సోదీ నాగరాజు, ముద్దలపల్లి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## రక్తదానం చేయండి - మరొకరికి ప్రాణదాత కండీ


బ్లడ్ డోనేట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు కార్య నిర్వహణ అశోక్ కుమార్

నల్లచెరువు, జనవరి 14, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల 2002-03 సంవత్సరానికి సంబంధించిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరం కార్యక్రమంలో మండల యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. బ్లడ్ డొనేషన్ కార్య నిర్వాహకుడు పూర్వ విద్యార్థి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఎంతో మంది వివిధ కారణాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు నల్లచెరువు జెడ్పి హైస్కూల్‌లో 2002-03 సంవత్సరానికి సంబంధించిన పూర్వ విద్యార్థుల సమూహ ఆలోచనతో కదిరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్‌ను సంప్రదించి ఆపద, ప్రాణాపాయస్థితిలో ఉన్న వారికి తమవంతు రక్తదానం చేస్తామని తెలపడంతో సూపరిండెంట్ అంగీకారంతో బ్లడ్ డోనేషన్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. బ్లడ్ డోనేషన్ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రాణదాతలకు నల్లచెరువు మండలానికి చెందిన లక్ష్మీపతి నాయుడు ఓఆర్‌ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వీడియో ఆల్బంను విడుదల చేసిన కోనా


వీడియో ఆల్బంను విడుదల చేస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 14 ప్రభాతవార్త

పట్టణంలో ఆర్ఆర్ డ్యాన్స్ అకాడమి రూపొం దించిన వీడియో ఆల్బంను ఆదివారం మాజీ ఎంపిపి, వైకాపా డోన్ నియో జకవర్గం పరిశీలకులు కోనా మురళీధర్‌రెడ్డి విడుదల చేశారు. కన్నా అంటూ కలిసినావే అన్న పేరుతో రూపొందించిన వీడియో ప్రజలను ఆకట్టుకుంటుందన్నారు. స్థానిక కళాకారులు సినిమా రంగంలో ముందుకు వెళ్లడం హర్షనీయమన్నారు. వారినిప్రోత్సహించేందుకు తమవంతు సహకా రం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తికోట సంరక్షణ సమితి చైర్మన్ విజయభాస్కరచౌదరి, శివచౌదరి, వైకాపా జిల్లా నాయకులు క్రషర్ మధుసూదన్‌రెడ్డి, చిత్ర డైరెక్టర్ హరికృష్ణ, ప్రవీణ్, కొరియోగ్రాఫర్ రవి, రాజేష్, చరణ్‌తేజ, సంతోష్, రఘువరన్, పాల్గొన్నారు.

## భోగి మంటల్లో జాబ్‌క్యాలెండర్ దగ్ధంచేసిన తెలుగుయువతనాయకులు

పుట్టపర్తిరూరల్,జనవరి 14, ప్రభాతవార్త

పుట్టపర్తితెలుగుదేశం పార్టీ కార్యాలయంఎదుట తెలుగుయువత నాయకులు పట్టణకన్వీనర్ రామాం జినేయులు ఆధ్వర్యంలో వైసిపి జీవోలను జాబ్ క్యాలెండర్ హామీ ప్రతులను బోగిమండల్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 4యేళ్ళ 8 నెలల వైసిపి పాలనలో యువతభవిష్యత్తు అధకారంలోకి వెళ్ళిందని, 2 లక్షల 43 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేయకుండా వైసిపిప్రభుత్వం మీనమేషాలు లెక్కగడుతున్న దని, గడచిన 5 యేళ్ళలో ఒక్క డిఎస్‌సి కూడా విడుదల చేయలేదన్నారు. ఆడుదాం ఆంధ్ర పేరిట యువతను మభ్యపెట్టి ఆర్భాటపు ప్రచారాలు చేస్తోందని, బిసిలపై, దళితులపై, సామాన్యులపై వైసిపి వైసిపినేతలు దాడులుచేస్తూ పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రశ్నించే గొంతులను వైసిపి ప్రభుత్వం అణచివేస్తోందన్నారు. ప్రజా సమస్యలు పట్టని ఈ ముఖ్యమంత్రి రానున్న ఎలక్షన్‌లలో గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి అంబులెన్స్ రమేష్, నియోజకవర్గ తెలుగుయువత కార్యదర్శి చిట్టిబాబు, మాజీకౌన్సిలర్ పోతన్న, బూత్ కన్వీనర్ సాయికుమార్, తెలుగుయువత నాయకులు పాల్గొన్నారు.

## రేపే నాగలమడక సుబ్రహ్మణేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవం

పావగడ, జనవరి 14 ప్రభాతవార్త


భక్తుల కొంగు బంగారంగా వెలసిన నాగల మడక సుబ్రహ్మణ్ణేశ్వర స్వామి

అనంతపురం జిల్లా సరిహద్దులో ఉన్న పావగడ తాలూకా నాగలమడకలోని అంత్యసుబ్రహ్మణ్యస్వామి బ్రహ్మరథోత్సవం రేపే (మంగళవారం) మధ్యాహ్నం 12 గంటల 20 నిమిషాలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ నెల 14వ తేది నుంచి 26వ తేది వరకు నాగల మడక సు బ్రహ్మణేశ్వర స్వామి ఉత్సవాలు జరుగుతుండటంతో అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు నిర్వహించారు.

**భక్తుల కొంగు బంగారంగా వెలిసిన సుబ్రహ్మణేశ్వరస్వామి :** పూర్వం నాగలమడక గ్రామంలో అన్నం బట్టు అనే బ్రాహ్మణుడు కుక్కే సుబ్రహ్మణ్యస్వామి ఆలయం నుంచి ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారని ఒకరోజు నిద్రిస్తున్న సమయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆయన కలలోకి వచ్చి పెన్నా నదిలో దాగి ఉన్నానని తనను వెలికి తీసి ప్రతిష్టించాలని చెప్పాడని, మరుసటి రోజు ఆ సుబ్రహ్మణ్యుడు నాగలితో పెన్నా నదిలో దును ఒనతుండడంతో ఏడు పడగల సర్పాకార శిల నాగలికి తగులుకొని బయటకు వచ్చిందని ఆ ఉద్భవ మూర్తిని పెన్నానది పక్కనే ప్రతిష్టింపచేశారని గ్రామస్తులు తెలిపారు. అప్పటి ను ంచి సుబ్రహ్మణ్ణేశ్వరస్వామి భక్తుల కొంగు బంగారంగా వెలిశ్యాడన్నారు. పులగం, వంకాయబజ్జిలను వండుకొని తినడం జాతరలోని ప్రత్యేక సాంప్రదాయంగా పాటిస్తుండడం విశేషం. స్వామివారి పజా కార్యక్రమాలు 14వ తేది అంకురార్పణ 15న ద్వజారోహణ, కళ్యాణోత్సవం, బ్రాహ్మణ సంతర్పణ, 16న స్వామివారి బ్రహ్మరథోత్సవం, 17 నుంచి 26వ తేది వరకు సర్వసేవ, అన్న సంతర్పణ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వీరేంద్రహెగ్డే ధర్మస్థల గ్రామీణాభివృద్ధి ట్రస్టు వారికి కృతజ్ఞతలు-చంద్రశేఖర్

మడకశిర జనవరి 14 ప్రభాతవార్త:


బిజెపి చంద్రశేఖర్

సత్యసాయి జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాలు మరియు మడకశిర మున్సిపాలిటీని శ్రీధర్మస్థల గ్రామీణాభివృద్ధి ట్రస్ట్ వారు దత్తత తీసుకొని అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చినందుకు గౌరవనీయులు పెద్దలు శ్రీవీరేంద్రహెగ్డే కు శ్రీధర్మస్థల గ్రామీణాభివృద్ధి ట్రస్ట్ వారికి బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు. పదేళ్ల నుండి ధర్మస్థల గ్రామీణాభివృద్ధి ట్రస్ట్ వారితో మాట్లాడి కార్యక్రమాన్ని మడకశిర నియోజకవర్గానికి తీసుకువచ్చేందుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి బిజెపి చంద్రశేఖర్ ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలియజేశారు.

## ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా యం.రాజు

-ఉత్తర్వులు వెలువరించిన జాతీయ అధ్యక్షుడు ఆర్.జె.ప్రకాష్

ఉరవకొండ, జనవరి 14 ప్రభాతవార్త


ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం.రాజు

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉరవకొండ పట్టణానికి చెందిన యం.రాజు నియమితులయ్యారు. ఈ మేరకు సమితి జాతీయ అధ్యక్షుడు ఆర్.జె.ప్రకాష్ ఆదివారం ఉత్తర్వులు వెలువరించారు. యం.రాజు ప్రస్తుతం సమితి జిల్లా అధ్యక్షుడిగా ఉండగా ఆయన సేవలను రాష్ట్రస్థాయిలో వినియోగించుకోవాలన్న ఉద్దేశంతో ఆయనకు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించారు. ఈ సందర్భంగా యం.రాజు మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎంఆర్‌పీఎస్‌ను మరింత బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించినందుకుగాను సమితి జాతీయ అధ్యక్షుడు ఆర్.జె.ప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## భాగ్యనగర్‌లో వికసిత్‌భారత్ సంకల్పయాత్ర


కార్యక్రమంలో మాట్లాడుతున్న బిజెవైఎం జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్

గుంతకల్లు టౌన్, జనవరి 14 ప్రభాతవార్త

స్థానిక భాగ్యనగర్‌లో ఆదివారం శాఖాబారి ఆధ్వర్యంలో వికసిత్‌భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా 17 శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు హాజరై కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంజుల వెంకటేష్, మొండ్ల కేశవ, కోశాధికారి మహేష్, సీనియర్ నాయకులు శేకన్న, వడ్డె రమేష్, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- ఎస్సై ఎన్‌వి రమణ

నంబులపూలకుంట, జనవరి 14, ప్రభాతవార్త:



భోగి, సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా మండలంలో పండుగ రోజులలో సంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి కెకెఎన్ అన్బురాజన్, ఎస్సై ఎన్‌వి రమణలు పేర్కొన్నారు. కోడి పందెలు, పేకాట నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

జూద క్రీడలు వద్దు- సంప్రదాయ ఆటలు ముద్దు అనీ, మండలంలో కోడి పందెలు, జూదం నిర్వహించకుండా ఉండేదుకు చర్యలు చేపడుతున్నామన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలో ఎటువంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా కోడి పందెలు, జూదం ఆడినా సంబంధిత పోలీస్ స్టేషన్‌వారికి లేదా డయల్ 100, 112 లేదా స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో టోల్‌ఫ్రీ నెంబర్ 14500 లకీ ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలన్నారు.

# వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కాపు రామచంద్రారెడ్డి

కళ్యాణదుర్గం, జనవరి 14 ప్రభాతవార్త



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కాపు రామచంద్రారెడ్డి

పట్టణంలోని స్థానిక బాలశ్రీను వారి ఎస్టేట్‌లో వార్త నియోజకవర్గం ఇన్‌చార్జ్ కెబి.మల్లికార్జునఆధ్వర్యంలో వార్త పత్రిక క్యాలెండర్‌ను రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం బ్రహ్మసముద్రం జడ్పిటిసి ప్రభావతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాపు రాబోయే ఎన్నికల్లో బరిలో నేను సైతం అంటూ నియోజకవర్గ ఓటర్లను ప్రసన్నం చేసుకోబోతున్న కాపు రామచంద్రారెడ్డి కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టిడిపి నాయకుని మృతికి నివాళులు అర్పించిన ఉన్నం

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 14 ప్రభాతవార్త



టిడిపి కార్యకర్త భౌతిక కాయానికి నివాలులు అర్పిస్తున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి

మండలంలోని ఉప్పవంక గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన మెంద్రగుత్తి నాగన్న భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, ఉన్నం ఉదయ్‌భాస్కర్‌చౌదరి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రహీమాన్, కొత్త సత్యనారాయణ, శివన్న, చంద్ర, మారెప్ప, మల్లి, విజయ్, శీన, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ చీకటి జీవోలను భోగిమంటల్లో తగలేస్తాం..

## - టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నాం హనుమంతరాయ చౌదరి..

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 14 ప్రభాతవార్త



మాట్లాడుతున్న టిడిపి రాష్ట్రఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నాం హనుమంతరాయ చౌదరి

రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవోలను కొత్త ఏడాది పండుగ సంక్రాంతి భోగి మంటల్లో జీవో ప్రతులను తగులబెట్టి రాష్ట్రానికి పట్టిన చీకటిని తొలగించాలని ఆ భగవంతున్ని కోరుకున్నామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు ఉన్నం హనుమంతరాయచౌదరి పేర్కొన్నారు. ఆదివారం భోగి సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణం వాల్మీకి కూలీలో భోగి మంటలు వేసి అందులో చీకటి జీవోలను తగులబెట్టారు. సైకో పోవాలి రాష్ట్రం బాగుపడాలి అంటూ నినాదాలు చేస్తూ భోగి మంటలు వేయడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున, యువ నాయకులు డాక్టర్ ఉన్నం మారుతిచౌదరి, మ ఆజీ మార్కెట్‌యార్డు చైర్మన్ కర్లకుంట రామాంజినేయులు, పట్టణ పార్టీ అధ్యక్షులు శర్మాస్, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల వెంకటేష్‌లు, మాజీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ డీకే రామాంజినేయులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు, అబ్దుల్ రహీమాన్, గౌనిశ్రీనివాసులురెడ్డి, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందరాజులు, గరికపాటి సురేష్, గరికపాటి హరికృష్ణ, మాజీ పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి సత్తి, షామీర్, మాజీ కౌన్సిలర్ నాగరాజు, ఊటంకి రామాంజినేయులు, ఇటుకల రామాంజినేయులు, కిషోర్, శ్రీధర్, దొడగట్ట చంద్ర, అచ్చువల్లి తిప్పేస్వామి, అన్వర్, బసవరాజు, కునే సాయినాథ్, బోర్ల గోపాల్, బండి గోపాల్, శివన్న, గుద్దిళ్లమాబు, రాజేష్, భీమలింగ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసి యువనాయకుడు

చిలమత్తూరు, జనవరి 14 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో వెంకటరెడ్డి

మండలంలోని దోర్నాలపల్లికి చెందిన వైసిపి యూత్ ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి ఆదివారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందచేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసి సంబరాల్లో పాల్గొన్నారు.

# ఎంఎస్ రాజుకి అభినందనలు తెలిపిన ఎస్సీసెల్ జిల్లా అధికార ప్రతినిధి ఆంజిబాబు...

కణేకల్లు, జనవరి 14 ప్రభాతవార్త:

ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి ఎంఎస్ రాజును హనకనహాళ్ ఆంజిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హనకనహాళ్ ఎస్సీ నాయకుడు ఆంజిబాబు మాట్లాడుతూ వైకాపా దుర్మార్గపు పాలన అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దమనకాండను నిరశిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 25పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రతిఘటన సదస్సులు, దళిత సమరభేరి ర్యాలీలు, దళిత శంఖారావం, సమ్మేళనం, సభలు, చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర పోరాట యోధుడిగా రాజు నిర్వహించారన్నారు. 47కేసులు పెట్టినా అంకితాబావంతో పార్టీని నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్తి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఐదు సంవత్సరాలు ధిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఎంఎస్ రాజు అందరికి ఆదర్శంగా నిలిచాడన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అభినందనలు తెలియజేశారు.

# గెలిపించండి అంతా మంచే జరుగుతుంది...

## కార్యకర్తల సమావేశంలో మెట్టు గోవిందరెడ్డి....

రాయదుర్గం, జనవరి 14 ప్రభాతవార్త:

వచ్చే ఎన్నికల్లో రాయదుర్గం వైసిపి అభ్యర్థిగా నన్ను గెలిపించండి అంతా మంచే జరుగుతుందని రాయదుర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని మెట్టు నివాసంలో ఐదు మండలాల వైసిపి కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తాయన్నారు. గతంలో మాదిరిగా నియోజకవర్గంలో కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామన్నారు. ఈ నాలుగున్నరేళ్లల్లో రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో అభివృద్ధి పనులు చేసినట్లు పేర్కొన్నారు. నన్ను గెలిపించడానికి ప్రతిఒక్కరు సహకరించి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల వైసిపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండుతున్నాయ్..గుండెలు మండుతున్నాయ్

## - విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణమా ?





ఫీజు పోయిన ట్రాన్స్‌ఫార్మర్ , ఎండిపోతున్న వరి పంట

చిలమత్తూరు, జనవరి 14 ప్రభాతవార్త

మండలంలోని దేమకేతేపల్లి గ్రామంలో విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా 5 ఎకరాల్లో రైతులు సాగుచేసిన పంటలు ఎండుతూ తమ గుండెలు మండుతున్నాయని గ్రామానికి చెందిన గంగాధరప్ప, సురేష్, రామప్ప, తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన ట్రాన్స్ ఫార్మర్‌లో ఫీజు పోయి దాదాపు 5 రోజులవున్నా విదు యత్‌శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. కొంత మంది చేసిన ఫిర్యాదుతో దేమకేతేపల్లి సచివాలయంలో పనిచేసే జూనియర్ లైన్‌మెన్ అమరాపురంకు బదిలీ చేశారన్నారు. కానీ ఎలాంటి ప్రత్నామ్యాయం చూడలేదన్నారు. అంతేకాకుండా చిలమత్తూరు మండల ఎఇ ఇన్‌చార్జ్ అవ్వడంతో అతను ఏమాత్రం అందుబాటులో వుండడంలేదన్నారు. దీని కారణంగా ఎవరికి చెప్పుకోవాలో తెలియడంలేదన్నారు. అయితే ఎన్నికల సంఘం నిబంధనల నేపథ్యంలో ఏ అధికారిని కూడా బదిలీ చేయడానికి వీలు లేదు. అయితే ఎలా బదిలీ చేశారన్నది చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా విద్యుత్‌శాఖ అధికారుల అనాలోచిత చర్యల వల్ల రైతుల పంటలు ఎండుతున్నాయి. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ ఉన్నతస్థాయి అధికారులు స్పందించి తమకు రెగ్యులర్ లైన్‌మెన్‌ను కేటాయించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# తగ్గిన సంక్రాంతి' కొనగోళ్ల సందడి..!

## -వర్షాభావంతో ఖరీఫ్, రబీ పంటలకు నష్టం జరుగడంతోనే ఈ పరిస్థితి

## -గణనీయంగా పెరిగిన నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు

ఉరవకొండ, జనవరి 14 ప్రభాతవార్త



ఉరవకొండ క్లాక్‌టవర్, తెలుగుతల్లి విగ్రహం సర్కిళ్లలో కొనుగోళ్ల సందడి నామమాత్రంగా ఉన్న దృశ్యాలు



సరాదాల పండుగ సంక్రాంతి సందడి నామమాత్రంగానే కనిపిస్తోంది. ఖరీఫ్, రబీ పంట కాలాల్లో సాగు చేసిన వేరుశెనగ, పప్పుశెనగ పంటలు తీవ్ర పరిస్థితుల కారణంగా అంతంత మాత్రంగానే చేతికందడంతో రైతుల్లో నిరాశ నిస్పృహాలే కనిపిస్తున్నాయి. హెచ్‌ఎల్‌సీ, జీబీసీ, హంద్రీనీవా కాలువ కింద వేల ఎకరాల్లో సాగైన పంటల పరిస్థితి అగమ్యగోచరంగా మారడం కూడా పండుగ సందడి తగ్గడానికి ఒక కారణంగా చెప్పవచ్చు.కొత్త ధాన్యాలు, పంటలు ఇళ్లకు చేరి ధాన్యలక్ష్మి కళకళలాడుతుంటే ఇంటి ముంగిట్లో కళ్లాపి చల్లిరంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలుపెట్టి, రకరకాల సంప్రదాయక పిండి వంటలు వండుకుని కుటుంబమంతా ఆరగించి అంగరంగ వైభవంగా జరుపుకునే 3రోజులపండుగలో ఈఏడాది కళాకాంతులు తగ్గాయని చెప్పాలి. దీనికితోడు గోరుచుట్టపై రోకటిపోటు అన్న చందంగా నిత్యవసర ధరలు సైతం విపరీతంగా పెరిగిపోవడంతో 'ఏం కొనేటట్టు లేదు..ఏం తినేటట్టు లేదు'...అన్న చందంగా తయారైంది సామాన్య, మధ్య తరగతి ప్రజల పరిస్థితి. ఉప్పు,పప్పులతో మొదలు కూరగాయల ధరలుకూడా చుక్కలనంటాయి. భోగి పండుగ రోజు సర్వసాధారణంగా ఉరవకొండ టవర్‌క్లాక్, తెలుగుతల్లి, పొట్టి శ్రీరాములు విగ్రహ సర్కిళ్లు కిక్కిరిసిన జనంతో రద్దీగా కనిపించాల్సి ఉండగా నామమాత్రంగానే సందడి కనిపించింది.

**కనుమరుగవుతున్న సంప్రదాయాలు :** భోగభాగ్యాల సంక్రాంతి పండుగ అంటే ప్రధానంగా అందరికీ గుర్తుకు వచ్చేది ఇంటి ముంగిటవేసే రంగు రంగుల ముగ్గులు, గంగిరెద్దుల నృత్యాలు. అయితే పట్టణాలమాట అటుంచితే పల్లెల్లోనూ వాటి ఊసే నేడు కనబడటంలేదని చెప్పాలి. ఇంటి ముంగిట కళ్లాపి చల్లడం, ముగ్గులు పెట్టడం ద్వారా ఇంటిలోకి క్రిమి కీటకాలు రావని చెబుతారు. అయితే నేటి ఆదునిక సమాజంలో పశు సంపద తగ్గిపోయి పేడ దొరకడం లేదంటూ దుకాణాల్లో లభించే పేడనీళ్ల తరహాలో ఉంటే రంగునీళ్ల ప్యాకెట్‌ను కొని నీళ్ల కలిపి కల్లాపి చల్లుకుంటున్నారు. అంతే కాకుండా పేరుకు మాత్రం ముగ్గులుపెట్టినా గొబ్బెమ్మల ఊసే లేకుండా పోతోంది. ఇక గంగిరెద్దుల నృత్యాలు, హరిదాసుల గాణాలు కాలక్రమేనా కనుమరుగైపోయాయనే చెప్పాలి. ఆధునీకత కొంత పుంతలు తొక్కుతున్నవేళ అనాధిగా వస్తున్న సాంప్రదాయలు అంతరించి పోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉంది.

# ఉత్సాహంగా 'భోగి' వేడుకలు

## -భోగి మంటలవద్ద చిన్నా, పెద్ద సందడి

ఉరవకొండ, జనవరి 14 ప్రభాతవార్త



ఇంటి ముందు రంగుల ముగ్గు వేసిన దృశ్యం

సంక్రాంతి సంబరాల్లో భాగంగా స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం మార్గశిర తదియ ఆదివారం భోగి వేడుకలు ఉత్సాహంగా, వైభవంగా జరిగాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వాడవాడల్లో చిన్నా పెద్దలు కలిసి తెల్లవారుజామున పాత వస్తువులతో భోగి మంటలువేసి కేరింతలు కొడుతూ సందడి చేశారు. అనాదిగా వస్తున్న నమ్మకం ప్రకారం రేగుపండ్లు, చెరకు ముక్కలు, బియ్యం, నువ్వులు, చిల్లర నాణేలు కలిపి కొత్త బట్టలు వేసి పిల్లలకు తలపై నుండి బోగిపండ్లు పోశారు. మహిళలు, బాలికలు తెల్లవారుజామునే లేచి ఇళ్లముందుర కళ్లాపిచల్లి రంగు రంగుల ముగ్గులు వేశారు. సాంప్రదాయ వంటలను వండుకొని కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి ఆనందంగా గడిపారు.

# ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి రమేష్‌బాబుకు ఘన సన్మానం

## -మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించిన మిత్ర బృందం

ఉరవకొండ, జనవరి 14 ప్రభాతవార్త



ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి వి.రమేష్‌బాబును సన్మానించిన దృశ్యం

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా సహాయ కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు వి.రమేష్‌బాబును ఆయన 10వ తరగతి మిత్ర బృందం ఆదివారం ఘనంగా సన్మానించింది. పట్టణంలో జరిగిన కార్యక్రమంలో వి.రమేష్‌బాబుకు షాలువాకప్పి పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాబోవు రోజుల్లో వి.రమేష్‌బాబు మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని పలువురు ఆకాంక్షించారు.

# 9 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

## - రూ. 10 వేలు స్వాధీనం

గుత్తి, జనవరి 14 ప్రభాతవార్త

మండలంలోని అబ్బేదొడ్డి గ్రామ శివారులోని ముళ్లపొదల్లో పేకాటస్థావరంపై ఎస్ఐ నబీరసూల్ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 9 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుడి 10,100 రూపాయలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

# బూదగవి సూర్యనారాయణస్వామి ఆలయంలో కాంగ్రెస్ ప్రత్యేక పూజలు

## -రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర విజయవంతానికి ప్రార్థనలు

ఉరవకొండ, జనవరి 14 ప్రభాతవార్త



బూదగవి గ్రామంలోని ప్రసిద్ధ సూర్యనారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర సజావుగా కొనసాగి విజయవంతం కావాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ఆదివారం మండల పరిధిలోని బూదగవి గ్రామంలోగల చోళరాజుల కాలంనాటి ప్రసిద్ధి సూర్యనారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాహుల్‌గాంధీ పేరుమీద స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేయించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మణిపూర్ (ఇంఫాల్) నుంచి ముంబాయి వరకు 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాలు, 100 లోక్‌సభ స్థానాలు, 337 అసెంబ్లీ స్థానాల మీదుగా 6,713 కిలోమీటర్లు న్యాయ యాత్ర కొనసాగనుందన్నారు. మణిపూర్ రాష్ట్రంలో చెలరేగిన హింస, అల్లర్లలో 180 మంది ప్రాణాలు కోల్పోవడంతో న్యాయ యాత్రను అక్కడి నుంచే ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందన్నారు. యాత్ర మార్చి 20 లేదా 21న ముంబాయిలో ముగియనుందన్నారు. యాత్ర చాలావరకు బస్సులో కొంతమేర పాదయాత్ర ద్వారా ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, సామాజిక న్యాయం వంటి అనేక అంశాలను ఈ యాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారన్నారు. కన్యాకుమారి నుంచి జమ్మూకాశ్మీర్ వరకు దాదాపు 4,000 కిలోమీటర్ల మేర చేపట్టిన భాతర్ జోడో యాత్ర మాదిరిగానే ఈ యాత్ర కొనసాగనుందని వివరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గఇంచార్జ్ పొడపాటి రామానాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు వడ్ల ఆంజినేయులు, జిల్లా కార్యదర్శి ఇంద్రావతి ఓబులేసు, వజ్రకరూరు మండల కార్యదర్శి పందికుంట శ్రీకాంత్ వర్మ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, నాయకులు దేవరాజ్, కుమారస్వామి, రామాంజినేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

రామగిరి, జనవరి 14 ప్రభాతవార్త



తీవ్రంగా గాయపడిన హరికృష్ణ

మండలంలోని నసనకోట సమీపంలో ఆదివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. రామగిరికి చెందిన హరికృష్ణ తెల్లవారు జామున అతని స్వగ్రామం కళ్యాణదుర్గంకు బయలుదేరి వెళ్లి గంగంపల్లి దాటగానే మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించడంతో వారు వచ్చి అనంతపురం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# టిడిపి కార్యాలయం ఎదుట భోగిమంటలు

రామగిరి, జనవరి 14 ప్రభాతవార్త



భోగి మంటలలో జీఓ కాపీలను దహనం చేస్తున్న టిడిపి నాయకులు

మండలంలోని రామగిరి టిడిపి కార్యాలయం ఎదుట ఆదివారం టిడిపి నాయకులు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. టిడిపి కార్యాలయం ఎదుట భోగిమంటలు వేసి అందులోవైసిపి తీసుకువచ్చిన ప్రజా వ్యతిరేక జీవో, చంద్రబాబు అక్రమ అరెస్టు ఎఫ్ఐఆర్ కాపీలను దహనం చేశారు. అనంతరం అక్కడ ముగ్గులు చేయించారు. ఈ ఏడాది మంచి జరగాలని వచ్చే ఎన్నికలలోఓ టిడిపి విజయఢంకా మోగించాలని వారు ఆకాంక్షించారు.

# ముగ్గులతో నిండిన లోగిళ్లు

రామగిరి, జనవరి 14 ప్రభాతవార్త



ఇంటిముందు ముగ్గులు వేస్తున్న దృశ్యం

మండలంలో సంక్రాంతి వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. భోగి సందర్భంగా గ్రామాలలో లోగిళ్లన్నీ ముగ్గులతో నిండిపోయాయి. ఇంటింటి ముందు మహిళలు ముగ్గులు వేసి గొబ్బెమ్మలు ఉంచి రంగురంగుల ముగ్గులు వేశారు. సంక్రాంతి అంటే ముగ్గులకు ప్రత్యేకత కావడం, భోగి మంటలు వేయడం వంటివి చేశారు. గ్రామాలలో భోగి మంటలు వేసుకున్నారు.

# విగ్రహ ప్రతిష్ఠాపనకు విరాళం

హిందూపురం టౌన్, జనవరి 14 ప్రభాతవార్త



విరాళం అందచేస్తున్న దృశ్యం

పట్టణంలోని మైలా పురం దండురోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో ఏర్పాటు చేయనున్న 27 అడుగుల ఏకశిలా విగ్రహప్రతిష్ఠాపనకు హిందూపురం పట్టణానికి చెందిన పట్టుచీరల వ్యాపారి ఏసి నాగరాజు లక్ష రూపాయల విరాళం అందచేశారు. అదేవిధంగా పురిగి గోపాల్ 50 వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా గోదాదేవి కళ్యాణం

హిందూపురం టౌన్, జనవరి 14 ప్రభాతవార్త



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని ఎంఎన్ రోడ్డులో వెలసిన శ్రీలక్ష్మీ హయగ్రీవ ఆలయంలో ఆదివారం గోదాదేవి కళ్యాణం వైభవంగా జరిగింది. తొలుత అమ్మ వారికి అభిషేకాలు నిర్వహించి అనంతరం వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వేదపండితుల నడుమ గోదాదేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. పూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో పంచాయతీ కార్యదర్శి మృతి

కంబదూరు, జనవరి 14 ప్రభాతవార్త



ప్రశాంతి (ఫైల్‌ఫోటో)

మండలంలోని తిమ్మాపురం గ్రామ సచివాలయం-2లో గ్రామ పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న ప్రశాంతి ఆదివారం ఆమె స్వగ్రామమైన ఐపార్శపల్లిలో విద్యుదాఘానికి గురయ్యారు. వెంటనే కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఆ గ్రామస్తులు, కుటుంబీకులు తెలిపారు. నీటి కోసం మోటర్ స్విచ్ వేస్తున్న క్రమంలో ఘటన జరిగినట్లు తెలుస్తోంది. దీంతో సంక్రాంతి పండుగ వేళ ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆమె మృతి పట్ల సచివాలయం ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేశారు.

# వైభవంగా భోగి పండుగ

తాడిమర్రి, జనవరి 14 ప్రభాతవార్త



భోగి మంటల్లో ప్రభుత్వ ఆదేశాలను తగలబెడుతున్న దృశ్యం



రంగవల్లికలు వేస్తున్న బాలిక

సంక్రాంతి పండుగ సందర్భంగా మొదటి రోజు జరుపుకునే భోగి పండుగను అన్ని వర్గాల ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా మహిళలు తమ ఇళ్ల ముందు పలు రకాల రంగవల్లికలతో అందంగా ముగ్గులు వేసి సంక్రాంతి పండుగను స్వాగతం పలికారు. నూతన వస్త్రాలను ధరించిన మహిళలు, పిల్లలు యువకులు ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతులను ఆదేశాల కాపీలను మంటల్లో వేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఆత్మకూరు గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ బిసి సెల్ నాయకులు ముసుగు శ్రీనివాసులు ఈసందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# భోగి మంటల్లో సీపీఎస్, జీపీఎస్ ప్రతులు దగ్ధం

## -ఓపీఎస్ విధానం పునరుద్ధరించాలని ఏపీసీపీఎస్ఈఎ ఉద్యోగులు

ఉరవకొండ, జనవరి 14 ప్రభాతవార్త



భోగి మంటల్లో సీపీఎస్, జీపీఎస్ జీఓ కాపీలను దగ్ధం చేస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను నిరసిస్తూ ఏవీ సీ వీ ఎన్ ఈ ఎ ఉద్యోగులు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం పట్టణంలోని స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద భోగి మంటల్లో సీపీఎస్, జీపీఎస్ జీఓ ప్రతులను దగ్ధం చేసింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం సీపీఎస్, జీపీఎస్ జీఓలను ఉపసంహరించుకొని వెంటనే ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసీపీఎస్ఈఎ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శర్మస్, చంద్ర, ఉరవకొండ జోన్ కార్యవర్గ సభ్యులు యుగంధర్, వేణు, కృష్ణ, మధు, అరవింద్, వర్మ, నాగరాజు, చెంద్రాయుడు, వెంకటస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యరాముని అక్షింతలు పంపిణీ

అగళి, జనవరి 14 ప్రభాతవార్త



అక్షింతలను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఈ నెల 22వ తేది అయోధ్యలో రాముని విగ్రహప్రతిష్టతోపాటు దేవాలయాన్ని ప్రారంభిస్తారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను, చిత్రపటాలను గ్రామగ్రామానికి ఇంటింటికీ విశ్వహిందూ పరిషత్ వారు చేరవేస్తున్నారు. విగ్రహ ఆవిష్కరణ రోజు ప్రతి ఇంటిలోనూ దీపాలను వెలిగించాలని, అదే విధంగా తారక మంత్రమైన మంత్రాన్ని జపించాలని, అది ఎంతో పవిత్రమైనదని శక్తివంతమైనది తెలిపారు.

# రాష్ట్రంలో కమ్ముకున్న చీకటి రోజులు

**- పౌరుల స్వేచ్ఛను హరిస్తున్న వైసీపీ ప్రభుత్వం - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి**
**- రాష్ట్ర సమస్యల ఫోటోలను పత్రాలను భోగి మంటల్లో దగ్ధం**

అనంతపురం అర్బన్, జనవరి 14 ప్రభాతవార్త

రాష్ట్రంలో చీకటి రోజులు కము ఉమకున్నాయని, నిరంకుశ పాలన నడుస్తోందని చీకటి జీవోలు తెచ్చి పోలీసు యంత్రాంగం ద్వారా తనకు ఇష్టం వచ్చే రీతిలో వ్యవహరించే పరిస్థితులు తీసుకు వచ్చిన వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం అర్బన్ క ఆర్యాలయం ఎదుట కీడు తొలగాలి ఏపి వెలగాలి అటూ రాష్ట్ర సమస్యల ఫోటోలను పత్రాలను భోగి మంటల్లో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంకుశ పాలనలో నియంత ఏలుబడిలో అప్రకటిత ప్రజాస్వామ్యంతో ఈ రాష్ట్రంలో చీకటి రోజులు కమ్ముకున్నాయని, ఇక్కడ ప్రజాస్వామ్యం కూని అయి ప్రజా వ్యతిరేక విధానాలు ప్రతిపక్షాల ఉనికి లేకుండా పౌరుల యొక్క స్వేచ్ఛను హరింపచేసే రీతిలో ఇతర రంగాలలోఉన్న వ్యక్తులు వ్యాపారస్తులు పారిశ్రామిక వేత్తల స్వేచ్ఛ వాయువులు పీల్చలేని పరిస్థితులు కల్పించి అనేక రకాలుగా చట్టాన్ని చుట్టంగా మార్చుకుని జీవోలు విడుదల చేసిన జగన్‌మోహన్‌రెడ్డి అందులో ఎక్కడైనా ప్రభుత్వాన్ని విమర్శించకూడదని నేను చెప్పిందే శాసనం వేదమని అనేటువంటి విధానా లతో కొనసాగుతున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు రాజకీ య పార్టీలు ప్రజా సంఘాలు పోరాటాలు చేస్తున్నాయన్నారు. అందులో భాగంగా కోర్టులు కూడా చివాట్లు పెట్టిన ఈ చీకటి జీవోలు తప్పు అని చెప్పినప్పటికీ తాను పోలీసు యంత్రాంగం ద్వారా తనకు ఇష్టం వచ్చే రీతిలో వ్యవహ రించేటువంటి విధానాలను వ్యతిరేకించడానికి తెలుగు దేశం పార్టీ ప్రజాస్వా మ్యబద్ధంగా అనేక రకాలుగా పోరాడుతోం దన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పాలని, తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేసుకుందామని, అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు కీడు తొల గాలి, ఏపి వెలగాలి, సైకో పోవాలి, సైకిల్ రావాలి,జగన్ పో వాలి, బాబు రావాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో దేవళ్ల మురళీ, నారాయణస్వామి యాదవ్, సరిపూటి రమణ, వన్నూరప్ప, పోతుల లక్ష్మినర సింహులు, కుంచపు వెంకటేష్, ముక్తియార్, నటేష్ చౌదరి, డాక్టర్ లక్ష్మీప్రసాద్, గోపాల్‌గౌడ్, రాజారావు, అజీజ్, టైలర్ శీనా, పావురాల శేఖర్, గుర్రం నాగభూషణ, సద్దాం హుస్సేన్, అంజి, మురళీ, తెలుగు మహిళలు, విజశ్రీరెడ్డి, రాములమ్మ, వసుంధర తదితరులు పాల్గొన్నారు.


చీకటి జీవోల నకళ్లను దగ్ధం చేస్తున్న టిడిపి నేతలు

## వచ్చే సంక్రాంతికి జనం మెచ్చే పాలన ఉంటుంది

**- మాజీ మంత్రి పరిటాలసునీత వ్యాఖ్యలు - వైజాగ్‌లో భోగి పండుగ నిర్వహణ.. భోగి మంటల్లో చీకటి జీవోలు**

అనంతపురం, జనవరి 14 ప్రభాతవార్త బ్యూరో

జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తన పాలన అంతా చీకటి జీవోలు, కక్ష సాధింపులకే పరిమితమయ్యారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత పనుల నిమిత్తం వైజాగ్‌లో ఉన్న ఆమె రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భోగిమంటల కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చినచీకటి జీఓలను భోగిమంటల్లో వేసి నిరసన వ్యక్తం చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో అనేక జీవోల ద్వారా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. కేవలం ప్రజలతో కేవలం ప్రజలతో మాత్రమే కాకుండా వారి పక్షాన నిలబడుతున్న ప్రతిపక్షాలను కూడా అణిచివేసేందుకు దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా జీవోలు తీసుకొచ్చాని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఓ-1 ద్వారా ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రభుత్వం చేశారని విమ ర్శించారు. ఎన్నోసార్లు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, జీవో లపై హైకోర్టు మొట్టికాయలు వేసినా ఈ ప్రభుత్వంలో మాత్రం కనీస స్పందన లేదని ఆమె విమర్శించారు. ఈ దుర్మార్గాలన్నీ ఈ భోగి మంటల్లో కాలిపోవాలని, రాష్ట్రాన్ని దుష్టపాలన నుంచి విడిపించి, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతిపౌరుడు ముందుకు రావాలన్నారు. 20 25 సంక్రాంతి పండుగను తెలుగు ప్రజలంతా సంతోషంగా గడుపు కోవాలం టే ప్రజలు ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే సంక్రాంతి పండుగకు రాష్ట్రం సుభిక్షంగాఉండేలా చంద్రబాబు పని చేస్తారని ఆమె అన్నారు.


ప్రతులను భోగి మంటల్లో వేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

## గోనుగుంట్ల సంక్రాంతి శుభాకాంక్షలు

ధర్మవరం టౌన్, జనవరి 14 ప్రభాతవార్త

ధర్మవరం మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రా ంతి పర్వదిన సందర్భంగా ఆయన నివాసంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాయణ పుణ్యకాలంలో ప్రజలు సుఖసంతో షాలతో వర్ధిల్లా లని ఆయన ఆకాంక్షించారు. ప్రజల్లో కాంతి పుంజం వెదజ ల్లడంతో చీకటిఅనే పేదరికం వారినుండి పారిపోతు ంద న్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రజల్లో కష్టాలు, చెడు నప్రభా వాలు తొలగిపోయి భోగభా గ్యాలు కలగాలని ఆయన దేవున్ని ప్రార్థించి నట్లు తెలిపారు. వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండి రైతులు క్షేమంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. దుష్టపాలన అంతరించి ప్రజా పాలన వస్తుందని, అందులో తెలుగు ప్రజలందరికీ మంచి జరుగుతుందని ఆయన కోరుకున్నారు.


గోనుగుంట్ల సూర్యనారాయణ

## పామిడిలో సంక్రాంతి సందడి

పామిడి, జనవరి 14 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం పట్టణం కిటకిటలాడింది. వస్త్రవ్యాపార రంగంలో పామిడి రెండవ ముంబాయిగా ప్రసిద్ధి గాంచడంతో వస్త్రాలు, వస్తువుల కొనుగోలు కోసం ప్రజల తరలి రావటం కారణంగా దుఖానాలు, అంగళ్ళు జనసంచారం తో సందడి సందడిగా వెల్లువిరిశా యి. పట్టణం, గ్రామాల్లోని దేవాల యాలన్నీ ప్రత్యేకంగా ముస్తాబు అయ్యాయి. ప్రజలు తమ తమ ఇళ్ళ ముంగిట రంగు రంగుల ముగ్గులను వేసి గొబ్బెమ్మలను పెటేందుకు రంగుల కొనుగోలు చేస్తూ బిజీబిజీగా గడిపారు. ఏడిసిసి బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఖిత, ఆమె తండ్రి వైసీపీ నేత, ఏడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మెన్ పామిడి వీరాంజనేయులు కుటుంబ సభ్యులతో తమ ఇంటి ముంగిట, ప్రభుత్వ జూని యర్ కళాశాలలో టిడిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి మార్నింగ్ వాక్ సభ్యులతో కలిసి భోగి మంటలను వెలిగించి ప్రజలంతా భోగబాగ్యాలతో సంక్రాంతిని సిరిసంపదలతో కనుమను కనువిందుగా జరుపుకోవాలని శుభాకాంక్షలను తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ప్రశాంతమైన జీవితాలను గడపాలని ఆకాంక్షించారు. హిందూ సాంప్రదాయం ఉట్టిపడేలా తెలుగు వారందరూ గొప్పగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని పండుగ విశిష్టతను వివరించారు.


భోగి మంటలు వేస్తున్న లిఖిత కుటుంబ సభ్యులు

## అర కొర చెల్లింపులకు ఆందోళన ఆగదు

అనంతపురం న్యూటౌన్, జనవరి 14 ప్రభాతవార్త

భోగి మంటల్లో ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను యుటిఎఫ్ నాయకులు ఆదివారం దగ్ధం చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి న అన్ని రకాల బకాయిలను పూర్తి స్థాయిలో చెల్లించే వరకు తమ పోరాటం ఆగదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు గోవింద రాజులు లింగయ్యలు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారం లోకి వచ్చిన ముఖ్యమంత్రి ఉద్యోగుల పట్ల అప్రజాస్వామికంగా, అహంకార పూరితంగా, నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము అధికారంలోకొస్తే ఉద్యోగుల పక్ష పాతిగా ఉంటామని, ఉదో ్యగులను అన్ని రకాలుగా వంచించారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న సొమ్ములను సైతం రాష్ట్ర ప్రభుత్వం తమ అవసరాలకు మళ్లించిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గౌరవా ధ్యక్షులు రమణయ్య సీనియర్ నాయకులు మహమ్మద్ జీలాన్ నాగేంద్ర నారపరెడ్డి, నరసింహారెడ్డి, వివిధ మండలాల నాయకులు శేషప్ప, కొండప్ప, శ్రీనివాసులు, వెంకటనాయుడు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


నకళ్లను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

## సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర నేత కామ్రేడ్ పెద్దన్న ఇక లేరు

**- ఉద్యమ సూరీడుకి ఘనంగా అంతిమ యాత్ర**
**- చివరి శ్వాస వరకు పేదలకు అబండగా నిలిచారు**

అనంతపురం, జనవరి 14 ప్రభాతవార్త బ్యూరో

ఎఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు, అనంతపురం జిల్లాలో సుదీర్ఘ కాలం ఎన్నో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన కామ్రేడ్ పెద్దన్న (75) ఆదివారం ఉదయం వేకువన 2 గంటలకు గుండెపోటుతో మర ణించారు. అనంతపురం నగరంలోని నాల్గవ రోడ్‌లో ఆయన స్వగృహం వద్ద పెద్దన్న పార్థివ దేహానికి పలువురు నేతలు, ఉద్యమకారులు, వివిధ ప్రజా సంఘాల ముఖ్యులు ఘనంగా నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, న్యాయవాదులు ఐదు కల్లు రవీంద్రరామ్ కుమార్, రవి, సిపిఎం జిల్లా నేతలు ఓబులు, రాంభూపాల్, వైసీపీ నాయకులు ఫయాజ్, వీర రామకృ ష్ణారెడ్డి, సిపిఐ నాయకులు లింగమయ్య, రాజారెడ్డి, నారాయణస్వామి, ప్రజల ప్రజా సంఘాలు, ఉద్యమ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. యువకునిగా కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి సారథ్యంలో పని చేయడం మొదలె ట్టారు. ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిగా ప్రజా ఉద్యమం కోస ం కృషి చేశారు. అనంతపురం పట్టణంలో ఇండ్లు లేని పేదలకు యువజన కాలనీతో మొదలుకొని స్టాలిన్, రజక నగర్, మండ్ల సుబ్బారెడ్డి (ఎంఎస్) నగర్‌వరకు వేలాది మందికి ఇంటి వసతి కల్పించారు. ఎన్‌జిఓ నాయకునిగా ఉద్యోగుల హక్కుల సాధన కోసం కృషి చేశారు. పంచాయితీరాజ్ డిపార్ట్ మెంట్‌లో పంప్ మెకానికల్ రాష్ట్ర సంఘాన్ని, తెలుగు గంగ హెచ్‌ఆర్ వర్కర్స్ యూనియన్‌లకు సారథ్యం వహించారు. ఆయిల్‌ఫెడ్ కార్మికుల, హమాలీలను ఆర్గనైజ్ చేశారు. రజక వృత్తి దారుల సంఘాలకు బాసటగా నిలిచారు. కో ఆపరేటివ్ సొసైటీ నడుపుతున్నారు. గత 2 సంవత్సరాలు నుంచి గుండె సంబంధించిన ఆరోగ్య సమస్యలతో దూర ప్రయాణాలు చేయలేకపోయి నప్పటికీ అనంతపురంలోని ప్రజా కార్యకలాపాలలో చివరి క్షణం వరకు పాల్గొన్నారు.

**కామ్రేడ్ పెద్దన్న అంతిమ యాత్ర :** 50 సంవత్సరాలకుపైగా దీర్ఘకాల ప్రజా ఉద్యమ జీవితం గడిపిన కమ్యూనిస్టు విప్లవ కారుడు కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి రాజకీయాలను వారసత్వంగా స్వీకరించి కామ్రేడ్ సి.పెద్దన్న పార్థివ దేహానికి ఘనంగా అంతిమ యాత్ర నిర్వహించి అంత్యక్రియలు నిర్వహించారు.


ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## రైస్ పుల్లింగ్ పేరుతో బురిడీ

(మొదటి పేజీ తరువాయి ) **ప్రజాప్రతినిధుల వెంట ఉంటూ...**కదిరి ఎమ్మెల్యే అనుచరుడిని అంటూ చెప"ుకుంటూ మండల కేంద్రంగా అనేక వ్యవహారాలు నడుపుతున్నట్టు సమాచారం. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ అందరూ తాను చెప్పినట్టు వినాలని హుకూం జారీ చేస్తుండడంతో అధికారులకు ఏం చేయాలో తెలియడం లేదు. మండల కేంద్ర అధికారులకు, పంచాయతీ కార్మికులకు యూనిఫాం ఇవ్వడం, చివరకు పోలీసులకు కూడా యూనిఫారం పంపిణీ చేసి వారిని తన ఆధీనం పెట్టుకున్నాడు. మాట వినని అధికారులను ఎమ్మెల్యే పేరుచెబుతూ బెదిరిస్తున్నట్టు తెలుస్తోంది. మేజర్ పంచాయతీలలో అనేక కాంట్రాక్టు, టెండర్లు పనులు చేస్తున్నారు. అవి బిల్లులు అయినా, కాకున్నా తన వద్ద ఉన్న సొంత నిధులతో కోట్ల రూపాయల పనులు చేస్తున్నాడు. పనులు చేశాక మేజర్ పంచాయతీ నిధులను అక్రమంగా కాజేస్తున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యే పేరు చెబుతుండడంతో ఏం చేయాలో తెలియక అధికారులు అయోమయానికి గురవుతున్నారు. ఓ దేవాలయానికి రూ.25 లక్షల చందా ఇస్తానని కూడా హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం అధికార పార్టీకి చెందిన నియోజకవర్గ సమన్వయకర్త మారడంతో అక్కడకు ఆయన పాగా వేసినట్టు తెలిసింది. ఏ ప్రజాప్రతినిధితో పని ఉంటే ఆ ప్రజాప్రతినిధి వద్ద చేరడం, అతని పేరు చెప్పుకుని దందాలు, భూఅక్రమాలు, దౌర్జన్యాలు చేస్తుండడంతో మండల ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అతనిపై చర్యలు తీసుకోవాలని కదిరి నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. అతని రైస్ పుల్లింగ్ పేరుతో చేసిన అక్రమాలపై, దందాలపై వార్త దినపత్రికలో మరిన్ని సమగ్రమైన కథనాలు వరుసగా రానున్నాయి.

## 16న ప్రధాని మోడీ లేపాక్షి ఆలయం సందర్శన

(మొదటి పేజీ తరువాయి ) చిలమత్తూరు రహదారిలోని పల్లపు భూములను ఎంపిక చేసి నాలుగు హెలిప్యాడ్‌ల నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు. పాలసముద్రం సమీపంలోని నాసిన్ ఇనిస్టిట్యూట్ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్రమోడి ఈ నెల 16న రానున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం లేపాక్షి ఆలయ సందర్శనకు ప్రధాని మోడి పర్యటన ఖరారు అయింది. వెంటనే ప్రధాని మోడి పర్యటన ఏర్పాట్లను ఏఎస్‌ఎల్ పికె యాదవ్, కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్‌పి మాధవరెడ్డి, టూరిజంశాఖ అధికారి నాగేశ్వరరావు, భారతీయ పురాతత్వ సర్వేక్షణశాఖ దక్షిణ భారతదేశ రీజినల్ డైరెక్టర్ నవరత్నకుమార్ పాఠక్ తదితరులు పర్యవేక్షణ ఏర్పాట్లను సమీక్షించారు. హెలిప్యాడ్ నుండి ఏ మార్గం ద్వారా ప్రధాని ఆలయానికి తీసుకరావాలో రూట్ మ్యాప్‌ను ఖరారు చేశారు. హెలిప్యాడ్ నుండి ప్రధానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను ఏ విధంగా చేయాలో సమీక్షించారు. అనంతరం ఆలయంలో ప్రధాని రూట్‌మ్యాప్‌లో కూడా ఖరారు చేశారు. ఆలయంలో ఏ విధంగా పూజలు నిర్వహించాలో సంబంధిత అధికారులు దేవాదాయశాఖ అధికారులకు అర్చకులకు సూచించారు. ఆలయ కట్టుబాట్లను ఆలయ పురోహితులు లక్ష్మీనరసింహాశర్మను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రధానమంత్రి పర్యటనపై అధికారులతో సుదీర్ఘ చర్చ నిర్వహించారు. ప్రధాని పర్యటనలో ఎలాంటి లోపాలు జరగకుండా అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలని ఉన్నతాధికారులకు కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్‌పి మాధవరెడ్డి, ఏఎస్‌ఎల్ పికె యాదవ్‌లు ఆదేశించారు. అదేవిధంగా ప్రధాని భద్రత అధికారి ఏఎస్‌ఆర్ పికె యాదవ్ ఏర్పాట్లను సమీక్షించారు. హెలిప్యాడ్ నుండి ఆలయం వరకు ఆలయంలోపల ప్రధాని ఆలయ సందర్శనలో ఎలాంటి భద్రత ఏర్పాట్లను చేయాలో సంబంధిత అధికారులతో సమీక్షించారు. భద్రతలో ఎలాంటి లోపం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి కంజాక్షన్, రూరల్ సిఐ వేణుగోపాల్, తహశీల్దార్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ పేరు ఎత్తే అర్హత ప్రకాష్‌రెడ్డికి లేదు

(మొదటి పేజీ తరువాయి ) దుయ్యబట్టారు. నిర్బంధంలో ఉన్న కూలీలు బెంగాల్ రాష్ట్రానికి చెందిన వారికి సామాన్యులను రక్షించాల్సిన పోలీసులే ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి అను చరులుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ విషయంపై న్యాయ విచారణ జరపాలని సిపిఐ రాష్ట్ర ఆర్యదర ఇశ రామకృష్ణ బహిరంగంగా డిజిపిని కోరారన్నారు. అయితే ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే రామకృ ష్ణను మీడియా ద్వారా విమర్శించడం తగదన్నారు. ఎమ్మె ల్యే ప్రకాష్‌రెడ్డి మాజీ రామకృష్ణను మీడియా ద్వారా విమర్శించడం తగద న్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తనను డబ్బు డిమాండ్ చేశాడని ఇవ్వని పక్షం లో తమ కూలీలను పోలీసుల సహకారంతో ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్బం ధించాడని కాలనీ కాంట్రాక్టర్ వాపోయినట్లు జాఫర్ పేర్కొన్నారు. అనుని త్యం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను విమరి ్శంచే స్థాయి వైసీపీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి లేదని విమర్శించారు. సిపిఐ రామ కృష్ణ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి జిల్లాలో ఎక్కడున్నాడో గుర్తు చేసుకోవాలన్నారు. కూలీల కిడ్నాప్ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, ఎస్పీ సీరియస్‌గా పరిగణించాలని డిమాండ్ చేశారు. బెంగాల్ నుంచి వచ్చిన కూలీ లకు న్యాయం జరగాల్సిందేనని విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకుం టామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, రామకృష్ణ, లింగమయ్య, నారాయణస్వామి, కేశవరెడ్డి, ఏఐ టియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, రైతు సంఘం నాయకులు వన్నారెడ్డి, పోతులయ్య, అల్లిపీరా, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**- సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరాను - పవన్ ఆశయసాధనకు నావంతు కృషి - వ్యాపారవేత్త బిఆర్ నాయుడు**

గుంతకల్లు టౌన్, జనవరి 14 ప్రభాతవార్త

జనసేన పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేస్తానని వ్యాపారవేత్త బిఆర్ నాయుడు అన్నారు. సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరానని పవన్‌కళ్యాణ్ ఆశయసాధనకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఆదివారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంగళగిరి లోన జనసేన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆమంచి స్వాములు సమక్షంలో పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ ఎలాంటి ఆదేశాలు ఇచ్చినా అందరిని కలుపుకుని కార్యకర్తలా పనిచేస్తానన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, టిడిపి కూటమి విజయం సాధిస్తుందని ఆశాభా వం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి విజయమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ నాయుడు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న జనసేన నాయకులు

# టిడిపితోనే అన్నివర్గాల అభ్యున్నతి సాధ్యం

**- చంద్రబాబు పాలనలో దళితుల జీవితాలు సుభిక్షం.. జగన్ పాలనలో అంధకారం**
**- చంద్రబాబు దళితుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను రద్దు చేసిన జగన్ నిధులను దారిమళ్లించారు**
**- విలేఖరుల సమావేశంలో టిడిపి జిల్లా ఎస్సీసెల్ అధికార ప్రతినిధి నల్లబోతుల శ్రీనివాసులు**

పామిడి, జనవరి 14 ప్రభాతవార్త

టిడిపితోనే అన్నివర్గాల అభ్యున్నతి సాధ్యం అని ఆపార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నల్లబోతుల శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్రంలో నియంత పాలనను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దళితుల సంక్షేమాన్ని గాలికొదిలి వారి అభ్యున్నతికి కేటాయించిన నిధులను దారిమళ్లించి అంధకారంలోకి నెట్టాడని జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నల్లబోతుల శ్రీనివాసులు ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో వైసీపీ పాలకుల నిర్లక్ష విధానాలపై ధ్వజమెత్తారు. చంద్రబాబునాయుడు పాలనలో ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దళితులను అభివృద్ధి పథంలో నడిపించా యని తెలిపారు. జగన్మోహ న్‌రెడ్డి అధికారం చేపట్టాక చంద్రబాబు నాయుడు దళితుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన 27 పథకాలను రద్దు చేస్తూ ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్లు, సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించాడని ఆరోపించారు. రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయకుండా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ దనార్జనే ధ్యేయంగా ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ అక్రమ కేసులతో అణచివేతకు గురి చేస్తున్నా రని విమర్శించారు. మాస్క్ అడిగిన పాపానికి దళిత కులానికి చెందిన డాక్టర్ సుధాకర్‌పై విచక్షణా రహితంగా దాడి చేసి సైకోగా ముద్రవేసి ఆయన మృతికి కారణం అయ్యారని, ఇదే కులానికి చెందిన డ్రైవర్ సుబ్రమణ ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎంఎల్‌సికి అగ్రతాంబూలం ఇస్తూ ఎస్సీ, ఎస్టీ వర్గాలపై తమ దమనాకాంధను కొనసాగి స్తూ జీవించే హక్కులను కాలరాస్తుండటం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి దేవదెరుగు కానీ ప్రతిపక్షాలు, ఎస్సీ, ఎస్టీలపై దాడులు, దౌర్జన్యాలు, శిరో ముండనాలు, ఆడవారిపై అత్యాచారాలు అధికం అయ్యాయని వీటన్నింటిని నివారించాల్సి న ఆయన వాటిని పెంచిపోషిస్తూ శునకానందం పొందుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయకుండా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ఎన్నికలు సమీపిస్తున్న నేపద్యంలో దళితులను మరోసారి మభ్య పెట్టి మోసం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విజయవాడ లో 125 అడుగుల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్ర హాన్ని ఆవిష్కరిస్తుండటం దయ్యాలు వేదాలు వల్లించి నట్లుందని ఎద్దేవ చేశారు. ధగాపడ్డ ఎస్సీ, ఎస్టీలు రాబోవు ఎన్నికల్లో ఓటు అనే అయుధం ద్వారం జగన్మో హన్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడుతూ చంద్రబా బునాయుడును మరోసారి ముఖ్యమంత్రి చేసేందుకు సిద్ధంగా ఉన్నారని రాబో యేది చంద్రన్న రాజ్యమని నల్లబోతుల శ్రీనివాసులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.


నల్లబోతుల శ్రీనివాసులు

## బీసీల ప్రగతి తేదేపాతోనే సాధ్యం

**- 17న జయహో బిసి సదస్సు విజయవంతం చేయండి - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి**

అనంతపురం అర్బన్, జనవరి 14 ప్రభాతవార్త

బిసిల ప్రగతి తేదేపాతోనే సాధ్యమని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి జయహో బిసి కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 17న జయహో బిసి సదస్సు అయిదవ రోడ్డులోని సాయిబాబా గుడి దగ్గర జరుగుతుం దన్నారు. మహిళలు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. పార్టీని మేనిఫెస్టోలో భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా దేశంలోనే మొదటిసారిగా బిసిల రక్షణ చట్టం తెచ్చి వారికే అన్ని విధాల అండగా నిలవాలని నిర్ణయించిందని, బిసిలకు వెన్నుదన్నుగా నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబునాయుడు నిలిచారన్నారు. గత ప్రభుత్వంలో బిసిల కోసం అనేక పథకాలు చేపట్టారని, వచ్చే ఎన్నికల్లో బిసిలు అంతా తేదేపాకు అండగా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్ర మంలో దాసరి శ్రీధర్, నారాయణస్వామి యాద వ్, దేవళ్ల మురళీ, సిమెంట్ పోలన్న, మారుతి కుమార్‌గౌడ్, పోతుల లక్ష్మినర సింహులు, కుంచెపు వెంకటేష్, గోపాల్‌గౌడ్, జెయం బాషా, కడియాల కొండన్న, మల్లికార్జున, పుల్లన్న, మురళీ, చెరుకూరి సుధాకర్, సూరి తదితరులు పాల్గొన్నారు.


జయహో బిసి కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

## టీడీపీతోనే మహిళలకు సంక్షేమం అభివృద్ధి...బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం, జనవరి 14 ప్రభాతవార్త

టీడీపీతోనే మహిళలకు సంక్షేమం,అభివృద్ధి జరుగుతుందని శింగనమల నియోజక వర్గం టీడీపీ ఇన్‌చార్జి బండారు శ్రావణీశ్రీ అన్నారు.ఆదివారం బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని వీరభద్ర కాలనీ యందు భవిష్యత్తుకి గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ టీడీపీ ప్రభుత్వంలో పండుగ పూట పేదలు సంతోషంగా పండుగ జరుపుకోనేందుకు గతంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను ఇచ్చినారు. ముఖ్యమంత్రి జగన్ అదికాంలోకి వచ్చినతరువాత పేదలకు పండుగరోజు సాంప్రదాయ వంటలు చేసుకోనే అవకాశం లేకుండ సంక్రాంతి కానుకలను రద్దుచేశారన్నారు.నిత్యవసర సరుకుల ధరలు ఆకాశానికి పెంచి, పేదలను ఆహార భద్రతకు దూరంగా ఉంచారు.వైసీపీ ప్రభుత్వ వైఫల్యం వల్ల పెరిగిన ధరలకు గ్యాస్ సిలిండరు పై వంటచేసే పరిస్థి నుండి తిరిగి కట్టెల పొయ్యి మీద వంట చేసే దుస్థితి ఏర్పడిందని మహిళలు వాపోతున్నారు. వాటితో పాటు బస్సు చార్జిలు,విద్యుత్ బిల్లులు,ఇంటిపన్నులు పెంచారు.ఇటు వంటి సమయంలో రాష్ట్ర ప్రజలకు పట్టిన కీడు తొలగించేందుకు చంద్రబాబు టీడీపీ మినీమ్యానిఫెస్టోలోని పథకాల ద్వారా తిరిగి మహిళలు, రైతులు, యువత ,పేదల భవిష్యత్తుకు చంద్రబాబు ష్యూరిటీతో గ్యారెంటీ లభిస్తుందన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు పథకాలు గురించి వివరిస్తూ కరపత్రలను పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట టీడీపీ నాయకులు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల హనుమంతురెడ్డి,దండువారిపల్లి ఆది నారాయణ, ఓబులపతి, రవీంద్ర, జంపాల కొండ, రవీం ద,నీలాంపల్లి రమేష్, ఉజ్జినప్ప తోపాటు పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.


బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో బండారు శ్రావణీశ్రీ

## మళ్లీ చంద్రన్న పాలన రావాలి

**- టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణీశ్రీ**

శింగనమల, జనవరి 14 ప్రభాతవార్త

రాష్ట్రం అభివృద్ధి పథంలో వెళ్లాలంటే మళ్లీ చంద్రన్న రావాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. ఆదివారం భోగి పండుగ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ప్రభుత్వ ప్రజావ ్య తిరేఖ నిర్ణయాలను నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో టిడిపి శ్రేణులతో కలిసి వివిధ సమస్యలకు సంబంధించిన కరపత్రాలను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధిక పన్నులు, కరెంటు బిల్లులు బాదుడు,జాబ్ క్యాలెం డర్‌ను ప్రకటిం చకపోవడం, మహిళలను, రైతులను, యువతను నట్టేట ముంచాడని ఆమె ఆరోపించారు. కనీసం రోడ్డుపైగల గుంతలను కూడా పూడ్చకపోవడంతో ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతుంటే కూడా పట్టించుకోకుండా పరిపాలన బాగుం దనుకోవడం దారుణమని విమర్శించారు. భోగిమంటలతో రాష్ట్రానికి పట్టిన కీడు పోవాలని ఆమె ఆశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయ కులు బండారు లీలావతి, మాజీ జడ్పిటిసి శాలిని, పసుపుల హనుమంతరెడ్డి, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, పొడరాళ్ల రవీంధ్ర, పెరవళి చిదానందనాయుడు, కూచీ బాబు, గురుగుంట్ల వెంకటరాముడు, ఆ పార్టీ నాయకులు బోయ సత్యానారాయణ, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


భోగి మంటల్లో జీవో ప్రతుల నకళ్లను వేస్తున్న దృశ్యం

## వైసీపీ కార్యకర్తలతో మెట్టు గోవిందరెడ్డి భేటి



కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం, జనవరి 14 ప్రభాతవార్త బ్యూరో

ఏపిఐఐసి చైర్మన్, రాయదుర్గం నియోజకవర్గం సమన్వయ కర్త మెట్టు గోవిందరెడ్డి అధ్యక్షతన ఆదివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. భారీగా కార్యకర్తలు హాజరయ్యారు. రాయదుర్గం నియోజకవర్గం గుమ్మఘట్ట మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలో ఆదివారం రాయదుర్గంలోని మెట్టు గోవింద్‌రెడ్డి, స్వగృహంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ.. ఎటువంటి భేదాలు లేకుండా అందరం ఐక్యంగా ఎన్నికల్లో పని చేద్దామన్నారు. మనం కలిసి మెలిసి పనిచేసి పార్టీని గెలిపించాల్సి న బాధ్యత మనందరిపై ఉందని వెల్లడించారు. కార్యకర్తలు నాయకుల్లో నమ్మకం మనోధైర్యం ఆత్మవిశ్వాసం పెంపొందించే బాధ్యత తనదని పేర్కొన్నారు. రాయదుర్గంలో నిరంతరం అందుబాటులో ఉంటాన న్నారు. ఎవరికి ఎవరిపై ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా వచ్చే ఎన్నికల్లో పనిచేయాల్సి న బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.

## ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

బుక్కరాయసముద్రం, జనవరి 14 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఆదివారం ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅథితులుగా పంచాయితీరాజ్ శాఖ డీఈ గుర్రాజరావు, గ్రామ సర్పంచు పార్వతి,రిక్రియేషన్ ఎంప్లాయిస్ క్లబ్ అధ్యక్షులు సూర్యనారాయణరావు,సభ్యులు శివకుమార్, సత్యనారాయణ,మాజి సర్పంచు లక్ష్మినారాయణ, రాజకీయ నాయకులు పూల నారాయణస్వామి,కేశన్న పాల్గొన్నారు.ఇందులో ముగ్గుల పోటీలో గెలు పొందిన వారికి బహుమతులు అందజేశారు.


ముగ్గులపోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న క్లబ్ సభ్యులు